
జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజా జ్యోతి

ప్రతిఅక్షరం - ప్రజల కోసం

ఖమ్మం

శనివారం 23
నవంబర్ 2024



## డాక్టర్ వేము.గంగరాజు సేవలు అభినందనీయం



### వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే..

# భయపడొద్దు

### కార్యకర్తలతో మాజీ మంత్రి హరీశ్‌రావు



**ఖమ్మం/ ఖమ్మం**

బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు ఖమ్మం పర్యటనలో భాగంగా శుక్రవారం ఉదయం 11గంటలకు ఖమ్మం నగరంలోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయం(తెలంగాణ భవన్)కు వచ్చారు. ఆయనతోపాటు మాజీ మంత్రులు పువ్వాడ అజయ్‌కుమార్, కరీంనగర్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి గంగుల కమలాకర్, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, - మిగతా3లో

## ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను వేగంగా పరిశీలించాలి

### మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య



**ఖమ్మం, నవంబర్ 22**

ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో గతంలో వచ్చిన ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను వేగంగా పరిష్కరించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఖమ్మం మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య ఆదేశించారు. శుక్రవారం ఖమ్మం నగరంలోని మున్సిపల్ కార్యాలయంలోని తన చాంబర్‌లో వివిధశాఖల అధికారులతో ఎల్ఆర్ఎస్ దరఖాస్తులపై సమీక్ష నిర్వహించారు. సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకరావాలని అన్నారు. కార్యక్రమంలో సుడా పరిధిలోని మండలాకు చెందిన ఎంపీవోలు, ఇరిగేషన్ అధికారులు, రెవెన్యూ అధికారులు, డీటీసీపీవో ప్రసాద్, ఏపీవో ఖాదర్, జేపీవో భాస్కర్ పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ విధులు

# పక్కాగా జరిగేలా చూడాలి

### స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ

- నిబంధనల ప్రకారం నూతన భవన నిర్మాణాల అనుమతులు జారీ
- పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలి
- 100 శాతం లక్ష్యాల మేరకు పన్ను వసూలు పూర్తి చేయాలి
- గ్రామ పంచాయతీల పని తీరుపై సమీక్షించిన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

ఖమ్మం జిల్లాలో గ్రామ పంచాయతీల విధులు పక్కాగా జరిగేలా చూడాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో గ్రామ పంచాయతీల పనితీరుపై అదనపు కలెక్టర్, సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ,జిల్లాలోని గ్రామ పంచాయతిల పరిధిలో నూతన భవన నిర్మాణాలకు సంబంధించిన అనుమతులు నిబంధనల ప్రకారం జారీ చేయాలని, లే ఔట్ అనుమతుల జారీ వివరాలు పక్కగా నమోదు చేయాలని సూచించారు. గ్రామ పంచాయతీలలో నిర్దేశిత లక్ష్యం మేరకు 100 శాతం పన్ను వసూలు పూర్తి చేయాలని అన్నారు. గ్రామాలలో వ్యాపారస్థుల ట్రేడ్ లైసెన్స్ రెన్యూవల్ - మిగతా3లో



## వాతావరణ మార్పు నేపథ్యంలో పిల్లల ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలి

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- హాస్టల్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి
- జలగంనగర్ లోని మైనారిటీ రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ సొసైటీని (బాలురు) తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



## వాతావరణ మార్పు నేపథ్యంలో పిల్లల ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలి

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

వాతావరణ పరిస్థితిలో వస్తున్న మార్పు నేపథ్యంలో హాస్టల్ లలో చదివే పిల్లల ఆరోగ్యం పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆదేశించారు.

శుక్రవారం జిల్లా కలెక్టర్ జలగంనగర్ లోని మైనారిటీ రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ సొసైటీని (బాలురు) తనిఖీ చేశారు.

విద్యాలయ ఆవరణ, లోపల పరిశీలించిన కలెక్టర్ విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు, విద్యాలయంలో తరగతుల నిర్వహణ, పాఠ్య పుస్తకాలు అందించారా, విద్యార్థులకు అందిస్తున్న భోజనం, త్రాగునీరు వంటి వివరాలను అడిగి తెలుసుకున్నారు.

విద్యార్థులకు అందిస్తున్న ఆహారం రుచిగా, శుభ్రంగా ఉంటుందా, కోడి గుడ్డు, పండ్లు వంటి పౌష్టికాహారం అందిస్తున్నారా వంటి వివరాలను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం విద్యాలయంలోని టాయిలెట్స్, హాస్టల్ ప్రాంగణం, వంట చేసే ప్రాంతం, డార్మెంటరీ తనిఖీ చేశారు. స్టోర్స్ లోని సరుకులను పరిశీలించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,రెసిడెన్షియల్ పాఠశాల, హాస్టల్ పరిసరాలు, ప్రాంగణాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అధికారులకు సూచించారు. విద్యార్థులకు తాజా సరుకులు, కూరగాయలతో భోజనం అందించాలని, నిల్వ చేసిన భోజనం పదార్థాలు విద్యార్థులకు ఇవ్వవద్దని కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

వాతావరణంలో వస్తున్న మార్పులను గమనిస్తూ పిల్లల ఆరోగ్యం పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలని, జలుబు, దగ్గు, జ్వరం లక్షణాలు కనిపిస్తే వెంటనే అవసరమైన చికిత్స అందజేయాలని, జింకల తండా వద్ద నూతనంగా నిర్మించే ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ లో శాశ్వత సౌకర్యాలు కల్పిస్తున్నామని, ప్రస్తుతం అత్యవసర వసతులు కల్పించేందుకు ప్రతిపాదనలు ఇవ్వాలని, పిల్లలకు వాటర్ హీటర్ ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

కలెక్టర్ తనిఖీ సందర్భంగా జూనియర్ లెక్చరర్లు జావేద్ పాషా, ఇందిర, మహేష్, సిబ్బంది హసన్, పర్వేజ్ పాష, తదితరులు వున్నారు.

## శివలింగాన్ని పెకలించిన దుండగులు...

**ఆందోళనకు దిగిన హిందూ సంఘాలు**

**రంగారెడ్డి :** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం ఫరూక్ నగర్ మండల కేంద్రంలో పురాతన శివాలయంలో గుర్తుతెలియని వ్యక్తులు గురువారం రాత్రి శివలింగాన్ని తొలగించి తీసుకెళ్లారు. పక్కనే ఉన్న వినాయకుడి విగ్రహాన్ని పొదల్లో పడేశారు. ఉదయాన్నే గుడికి వచ్చిన పూజారికి శివలింగం, వినాయకుడి విగ్రహం కనిపించకపోవడంతో ఆలయ ఆవరణలో వెతకగా వినాయకుడి విగ్రహం ఒకటి మాత్రమే లభించింది. శివలింగం ఎక్కడ కనిపించలేదు. విషయం తెలుసుకున్న హిందూ సంఘాలు శివాలయం ముందు ఆందోళనకు దిగాయి. రాష్ట్రవ్యాప్తంగా దేవాలయాలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని హిందూ సంఘాలు డిమాండ్ చేశాయి. రాష్ట్రంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించాలని, మతాల మధ్య చిచ్చు పెట్టాలని చూస్తున్న సంఘ వ్యతిరేక శక్తులను గుర్తించి కఠినంగా శిక్షించాలని కోరారు.

## కలెక్టరేట్ లో దిశా సమావేశం

**హాజరయిన మంత్రులు తుమ్మల, కోమటిరెడ్డి**

**నల్గొండ :** నల్లగొండ జిల్లా కలెక్టరేట్ లో దిశా మీటింగ్ జరిగింది. మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరవ్వగా.. ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యేలు బీఎల్ఆర్, జైవీర్ రెడ్డి, కలెక్టర్ ఇలా త్రిపాటి, ఎస్పీ శరత్ చంద్ర పవార్ పాల్గోన్నారు. వ్యవసాయంలో ప్రస్తుతని ధాన్యము సేకరణ సహా వచ్చే రబీ సాగుకు అవసరమైన విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉన్న వాటిపై చర్చ జరగనుంది. అంతకుముందు.. రైతు ప్రభుత్వం స్థానిక ఎన్జీ కాలేజ్, డిగ్రీ ఉమెన్స్ కాలేజీలలో ఆర్ఓ వాటర్ ప్లాంట్లను మంత్రులు ప్రారంభించారు. కొత్తపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంత్రుల బృందం పరిశీలించింది.

## రెండు లారీలు ఢీ..ఇద్దరు డ్రైవర్లకు గాయాలు

**జగిత్యాల :** కొండగట్టు వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. ఎదురెదురుగా వచ్చిన రెండు లారీలు ఢీ కొన్నాయి. ఘటనలో లారీలు ముందు భాగం నుజ్జు నుజ్జు కాగా అందులో ఇద్దరు డ్రైవర్లు ఇరుక్కుపోయారు. పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది, జేసీబీల సాయంతో అతి కష్టం మీద డ్రైవర్లను బయటకు తీసారు. రాజస్థాన్ కి చెందిన మార్బుల్ లారీ కరీంనగర్ నుంచి జగిత్యాల వస్తుంది. మరో లారీ జగిత్యాల నుంచి పత్తిలోడుతో కరీంనగర్ వెళ్తుంది. గాయపడ్డ డ్రైవర్లు దేవిలాల్, వీరయ్య లను జగిత్యాల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

## వాలంటీర్ల నిరసన

**కాకినాడ :** అసెంబ్లీలో మంత్రి బాల వీరాంజనేయ స్వామి వాలంటీర్ల విషయంలో ప్రజలకు అసత్యాలు చెప్తుంటే చంద్రబాబు మౌనంగా ఉండడాన్ని తప్పుపడుతూ సిఐటియు ఆధ్వర్యంలో ఏపీ గ్రామ వార్డు వాలంటీర్ల సంఘం కాకినాడ జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించి నిరసన తెలియజేశారు ఈధర్నాను ఉద్దేశిస్తూ సిఐటి జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్ కుమార్, వాలంటీర్ల సంఘం నాయకులు మాట్లాడుతూ 2023 ఆగస్టు తర్వాత వాలంటీర్లను రెన్యువల్ చేయకుండా 2024 మే వరకు వేతనాలు ఎలా చెల్లించారని ప్రశ్నించారు. ఎన్నికల విధుల నుండి వాలంటీర్లను తప్పించాలని హైకోర్టుకు ఎందుకు వెళ్లారని నిలదీశారు. దేవాలయం లాంటి అసెంబ్లీలో ప్రజలకు అసత్యాలు చెప్పడానికి మానుకోవాలని, మంత్రి బాల వీరంజనేయ స్వామి వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని, చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు వాలంటీర్లందరిని కొనసాగించి, 10వేలు వేతనాలు చెల్లించాలని డిమాండ్

## వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే.. భయపడొద్దు

-మొదటిపేజీ తరువాయి

ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ తదితరులు ఉన్నా రు. హరీశ్‌రావును కలిసేందుకు, ఆయనతో ఫొటోలు దిగేందుకు కార్యకర్తలు, నాయకులు ఉత్సాహం చూపా రు. ప్రతి కార్యకర్తతో కరచాలనం చేస్తూ ఉద్యమకారులను, పరిచయం ఉన్న నాయకులను, కార్యకర్తలను ఆత్మీయంగా పలకరించారు. వారి కుటుంబసభ్యుల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. మంచి రోజులు రానున్నాయని, ఏ ఒక్కరూ బాధపడాల్సిన అవసరం లేదన్నారు. రాష్ట్రంలో వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని కేసులకు భయపడాల్సిన పనిలేదన్నారు. పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని సీఎం రేవంత్‌రెడ్డి వమ్ముచేశాడని, కాంగ్రెస్‌కు ఓటువేసిన ప్రజలే ఛీదరించుకుంటున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మె ల్యే సండ్ర వెంకటవీరయ్య, జడ్పీ మాజీ చైర్మన్ లింగాల కమల్‌రాజ్, డీసీసీబీ మాజీ చైర్మన్ నాగభూషణం, బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు, బొమ్మెర రామ్మూర్తి, బెల్లం వేణు, ఎడ్లపల్లి ప్రసాద్ పాల్గొన్నారు.

**హరీశ్‌రావును కలిసిన న్యాయవాదులు**

భారత రాష్ట్ర సమితి లీగల్ సెల్ ఆధ్వర్యంలో హరీశ్‌రావును న్యాయవాదులు కలిసి వినతిపత్రం అందజేశా రు. ఖమ్మం జిల్లా కోర్టులో ఉన్న నాన్ క్యాడర్ పోస్టులను క్యాడర్ పోస్టులుగా చేయాలని ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని, దీనివల్ల కక్షిదారులకు తక్షణ న్యాయసహాయం అం దదని తెలిపారు. నాన్ క్యాడర్ పోస్టులను పూర్తిచేయకపోవడం వల్ల న్యాయవాదులు, పోలీసులతోపాటు కక్షిదారులకు ఇబ్బంది కలుగుతున్నదని విన్నవించారు. న్యాయవాద రక్షణ చట్టంని అసెంబ్లీలో ప్రవేశపెట్టే విధంగా చూ డాలని హరీశ్‌రావును కోరారు. కార్యక్రమంలో బిచ్చాల తిరుమలరావు, కొత్త వెంకటేశ్వరరావు, సుగుణరావు, దిలీప్‌చౌదరి, నిరోషా, షేక్ మల్సూర్ పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ విధులు పక్కాగా జరిగేలా చూడాలి

-మొదటిపేజీ తరువాయి

జరిగేలా చూడాలని, గ్రామ పంచాయతీలలో ఉండే సెల్ టవర్ల నుంచి ఫీజు సకాలంలో వసూలు చేయాలని, నూతన సెల్ టవర్ ఏర్పాటు ప్రతిపాదనలు సకాలంలో డిస్పోస్ చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. గ్రామ పంచాయతీలలో పారిశుధ్య నిర్వహణ పట్ల ప్రత్యేక చర్య తీసుకోవాలని, మల్టీ పర్పస్ వర్కర్లకు వేతనాలు, సీసీ చార్జీలు, ట్రాక్టర్ లోన్ రీ పేమెంట్ అమౌంటు సకాలంలో చెల్లించాలని అన్నారు. ఉపాధి హామీ క్రింద మంజూరు చేసిన అభివృద్ధి పనులను గ్రామసభల ద్వారా ఆమోదింపజేసుకొని వెంటనే గ్రౌండ్ చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి ఆశలత, డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, ఎంపిడిఓలు, ఎం.పి.ఓలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ వేము.గంగరాజు సేవలు అభినందనీయం డిఎం రాజ్యలక్ష్మి

**పెద్ద కోరుకొండిలో దివ్యాంగులకు ఉచితంగా బస్సు పాస్ లు పంపిణీ చేసిన సత్తుపల్లి డిపో మేనేజర్ యు.రాజ్యలక్ష్మి**




**కల్లూరు నవంబర్ 22(ప్రజా జ్యోతి):** పెద్ద కోరుకొండి గ్రామంలో దివ్యాంగులందరికీ ఉచితంగా బస్సు పాస్ లను ప్రతి సంవత్సరం అందజేస్తున్న డాక్టర్ వేము గంగరాజు సేవలు అభినందనీయమని సత్తుపల్లి డిపో మేనేజర్ యు రాజ్యలక్ష్మి పేర్కొన్నారు.శుక్రవారం పెద్ద కోరుకొండి గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద మాజీ సర్పంచ్ వేము రత్తమ్మ ఆధ్వర్యంలో డాక్టర్ వేము.గంగ రాజు ఆర్థిక సహాయంతో అర్హులైన దివ్యాంగులకు ఉచితంగా ఆర్టీసీ బస్ పాస్ లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అర్హులైన దివ్యాంగులందరూ బస్సు పాస్ లతో పల్లె వెలుగు ఎక్స్ప్రెస్ డీలక్స్ బస్సులలో 50% రాయితీతో ప్రయాణించవచ్చని అన్నారు.గత నాలుగు సంవత్సరాలుగా గ్రామంలో అర్హులైన దివ్యాంగులందరికీ తన సొంత ఖర్చులతో బస్ పాస్
లను అందజేస్తున్న డాక్టర్ వేము. గంగరాజు ని ఈ సందర్భంగా ఆమె అభినందించారు.పెద్ద కోరుకొండి గ్రామంలో అర్హులైన దివ్యాంగులు అందరూ గ్రామపంచాయతీ కార్యాలయానికి వచ్చి ఆర్టీసీ వారు అందించే 50% రాయితీతో కూడిన బస్సు పాస్ లను ఉచితంగా తీసుకుని వెళ్లారు.దివ్యాంగుల అందరికీ ఈ సందర్భంగా దాత అయిన వేము గంగరాజు కి,వారి తల్లి మాజీ సర్పంచ్ వేము రత్తమ్మ కి,వేము ఇసాక్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో విలేజ్ బస్ ఆఫీసర్ కిన్నెర.ఆనందరావు,కంచి సాంసన్,దివ్యాంగుల గ్రామ అధ్యక్షులు వేమిరెడ్డి జానారెడ్డి, వడ్రానపు హరికృష్ణ,బెజవాడ నరసింహ,వేము మరియదాసు, బెజవాడ అలివేలు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో 75.15 శాతం సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పూర్తి

-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
-కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ వివరాలు సేకరించిన ఎన్యుమరేటర్
-సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే వివరాలు వెల్లడించిన జిల్లా కలెక్టర్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

ఖమ్మం జిల్లాలో నవంబర్ 21 నాటికి 75.15 శాతం సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పూర్తయినట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. శుక్రవారం సర్వే ఎన్యుమరేటర్ లు ఖమ్మం కలెక్టర్ క్యాంపు కార్యాలయానికి చేరుకుని, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కుటుంబ సర్వే నిర్వహించారు. సర్వే సిబ్బందికి కలెక్టర్ పూర్తిగా సహకరిస్తూ వివరాలను తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ఖమ్మం జిల్లాలో హౌస్ లిస్టింగ్ చేసిన మొత్తం 5 లక్షల 67 వేల 338 ఇండ్లను సర్వే కోసం గుర్తించామని, నవంబర్ 21 నాటికి 4129 ఎన్యుమరేటర్ బ్లాక్ పరిధిలో మొత్తం 4 లక్షల 26 వేల 333 ఇండ్ల సర్వే పూర్తయిందని అన్నారు. అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా ఖమ్మంలో 54.96 శాతం, పాలేరులో 80.93 శాతం, మధిరలో 80.66 శాతం, వైరా లో 88.54 శాతం, సత్తుపల్లిలో 88.54 శాతం, జిల్లా వ్యాప్తంగా 75.15 శాతం సర్వే పూర్తయిందని కలెక్టర్ తెలిపారు.





జిల్లాలో పెండింగ్ సర్వే ప్రక్రియ సకాలంలో పూర్తి చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. ప్రజల నుంచి సేకరించిన సమాచారం పకడ్బందీగా భద్రపర్చాలని, డేటా ఎక్కడా లీక్ కాకుండా చూసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 8న ఓహో మేఘమాల కార్యక్రమం



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

డిసెంబర్ 8 ఆదివారం సాయంత్రం భక్త రామదాసు కళాక్షేత్రం లో స్వర సుధ మ్యూజికల్ డైరెక్టర్ కె మాధవరావు ఆధ్వర్యంలో ఓహో మేఘమాల కార్యక్రమం ప్రదర్శించబడుతుంది.స్వర మాధుర్య ఘంటసాల కు స్వర నీరాజనం పలుకుతూ ఘంటసాల సూపర్ హిట్ సాంగ్ తో పాటుగా మనసుని ఉల్లాసపరిచే చక్కని నృత్యాలు ప్రదర్శించబడతాయి. ఈ కార్యక్రమానికి అందరు ఆహ్వానితులై చూసి ఆనందంచవలసిందిగా ఆయన కోరారు.

# టి.డి.పి కూటమిగా ఏర్పడి స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ

ప్రజా జ్యోతి మధిర

స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేస్తుంది:టి.డి.పి ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ డా వాసిరెడ్డి.రామనాధం మధిర మునిసిపాలిటీ పరిధిలోని ఇల్లెందులపాడు గ్రామంలో 21/11/2024న టీడీపీ సభ్యత్వం నమోదు కార్యక్రమం చేపట్టటం జరిగింది . ఈ సందర్భంగా డా వాసిరెడ్డి.రామనాధం పార్టీ రాష్ట్ర నాయకుడు చేకూరి.శేఖర్ బాబు,పట్టణ కన్వీనర్ మల్లాది.హనుమంతరావు తదితరులు మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో టి.డి.పి తన మిత్రపక్ష పార్టీలతో కూటమిగా ఏర్పడి పోటీ చేస్తుందని,ఇందుకు అనుగుణంగా తెలంగాణలో రాజకీయ సమీకరణలు మారబోతున్నాయని అన్నారు,ప్రస్తుతం కొనసాగుతున్న టి.డి.పి సభ్యత్వ నమ్మోదు కార్యక్రమాన్ని విజయవంతం చెయ్యటం ద్వారా పార్టీ శ్రేణులు సన్నద్ధం కావాలని కోరారు,సభ్యత్వ నమ్మోదు తర్వాత పార్టీ సంస్థాగత నిర్మాణానికి తుదిరూపునిచ్చి ప్రతిపక్ష పార్టీగా సమర్థవంతమైన కార్యాచరణ రూపొందించుకొని టి.డి.పి నిర్ణయాత్మక పాత్ర పోషించే దిశగా ప్రజా సమస్యల పై పోరాడుతుందని నాయకులు స్పష్టతనిచ్చారు.ఈ కార్యక్రమంలో ఇల్లెందులపాడు టీడీపీ సీనియర్ నాయకులు చావ శివాజీ ,వాసిరెడ్డి





నాగేశ్వరరావు, కోట గోపి, మన్నేపల్లి ప్రవీణ్, గద్దల్ల కృష్ణ, చావ అనిల్, రేగళ్ళ పుల్లయ్య, పంతంగి కృష్ణ, పార్వేపు వెంకటేశ్వర్లు, బి రాయప్ప అల్లు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాస్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ కు ఎంపికైన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మహదేవపురం

- మధిర మండల స్థాయిలో మొదటి బహుమతిని గెలుచుకొని జిల్లా స్థాయికి ఎంపిక
-ఈనెల 28న జరిగే జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ లో కూడా ప్రతిభ చూపాలి
- విద్యార్థుల అభినందన సభలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ .సాధు సమాధానం





ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో జరిగిన మధిర మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ లో లిజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మహదేవపురం మొదటి బహుమతిని గెలుచుకొని జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ కు ఎంపికైంది. ఆ సందర్భాన్ని పురస్కరించుకొని ఈరోజు పాఠశాలలో విద్యార్థులకు అభినందన సభ జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ సాధు సమాధానం మాట్లాడుతూ, పాఠశాల విద్యార్థులు లిఱుగు సంధ్యారాణి,బట్టా కీర్తి, మర్సకట్ల త్రివేణి మధిర మండల స్థాయిలో ప్రతిభ చూపి మహదేవపురం పాఠశాలను మొదటి స్థానంలో నిలిపారని, అదే విధంగా ఈ నెల 28న ఖమ్మంలో జరిగే జిల్లా స్థాయి టాలెంట్ టెస్టులో కూడా ప్రతిభ చూపి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. పాఠశాల ఉపాధ్యాయులు లిడి. వెంకటేశ్వరరావు, పి. సుధాకర్,యం. కృష్ణవేణి, వి. లక్ష్మీ ప్రసన్నకుమారి, ఏ. వినోద్ రావు, వి. రాములు, కె. వేణుగోపాలరావు తదితరులు విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.

# తెలంగాణవ్యాప్తంగా నార్కొటిక్స్ పీఎస్

ప్రజా జ్యోతి ఆర్సీ మధిర

రాష్ట్రంలో డ్రగ్స్, గంజాయిని కట్టడి చేసేందుకు నార్కొటిక్స్ పోలీస్ స్టేషన్స్ అందుబాటులోకి రానున్నాయి. లా అండ్ ఆర్డర్, సైబర్ క్రైమ్ పీఎస్‌ల తరహాలోనే డ్రగ్స్ సహా ఇతర మాదకద్రవ్యాల కేసులను దర్యాప్తు చేయనున్నాయి. టీజీ యాంటీ నార్కొటిక్స్ బ్యూరో డైరెక్టర్ పర్యవేక్షణలో నార్కొటిక్స్ పీఎస్‌లు పనిచేయనున్నాయి. ఇందులో భాగంగా వరంగల్ నార్కొటిక్స్ పీఎస్‌ను సీఎం రేవంత్‌రెడ్డి మంగళవారం ప్రారంభించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే హైదరాబాద్, రాచకొండ, సైబరాబాద్ కమిషనరేట్లు సహా జిల్లాల్లోని అన్ని యూనిట్స్‌లో నార్కొటిక్స్ పోలీస్ స్టేషన్స్ ఏర్పాటు చేస్తున్నారు. కేసులు నమోదు చేయడంతో పాటు నిందితుల అరెస్ట్, గంజాయి, డ్రగ్స్ రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు ప్రత్యేక పోలీస్ సిబ్బందిని నియమించనున్నారు. నార్కొటిక్స్ పోలీస్ స్టేషన్స్‌లో ఎన్‌డీపీఎస్ యాక్ట్ కింద నమోదయ్యే కేసులను దర్యాప్తు చేస్తారు. ఎన్‌డీపీఎస్ యాక్ట్ కేసులు నార్కొటిక్స్ పీఎస్‌లకే స్థానిక లా అండ్ ఆర్డర్ పోలీసులు రిజిస్టర్ చేసే కేసులను కూడా నార్కొటిక్స్ పీఎస్‌కు బదిలీ చేస్తారు. ప్రతి పీఎస్‌కు డీఎస్పీ స్టేషన్ హౌస్ ఆఫీసర్‌గా వ్యవహరించనున్నారు. లా అండ్ ఆర్డర్ పీఎస్‌లలో పనిచేస్తున్న సిబ్బందిని డిప్యూటేషన్‌పై నియమించనున్నారు. ఈ ప్రక్రియను ఇప్పటికే




టీ న్యాబ్ ప్రారంభించింది. డ్రగ్స్, గంజాయి కేసుల దర్యాప్తులో ఉత్తమ పనితీరును కనబరిన పోలీస్ సిబ్బందిని నార్కొటిక్స్ పీఎస్‌లలో నియమించేందుకు ఏర్పాట్లు చేస్తున్నది. ప్రస్తుతానికి హైదరాబాద్ నార్కొటిక్ పీఎస్ కోసం నాంపల్లిలోని హైదరాబాద్ పాత కలెక్టరేట్‌లో,సైబరాబాద్ నార్కొటిక్స్ పీఎస్ కోసం హఫీజ్‌పేట, రాచకొండ నార్కొటిక్స్ పీఎస్ సరూర్‌నగర్‌లో ఏర్పాటు చేయనున్నారు. లా అండ్ ఆర్డర్, ఎక్సైజ్ పోలీస్ స్టేషన్స్‌లో నమోదు అయ్యే కేసులను నార్కొటిక్స్ పీఎస్ సిబ్బంది దర్యాప్తు చేసే విధంగా అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నారు.

# సుడా పరిధిలో ఎల్ఆర్ఎస్ ఫైల్ పరిష్కకారం రివ్యూ మీటింగ్



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

సుడా పరిధిలోని యల్ ఆర్ ఎస్ ఫైల్స్ పరిష్కారానికి సుడ వైస్ చైర్మన్ అభిషేక్ అగస్త్య అధికారులతో మున్సిపల్ కార్యాలయం లో రివ్యూ నిర్వహించారు. యల్ ఆర్ ఎస్ దరఖాస్తులను వేగంగా పరిశీలించాలని, ఏమైనా సమస్యలు వుంటే తన దృష్టికి తేవాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో సుడా మండలాల ఎంపీఓ లు, ఇరిగేషన్ అధికారులు, రెవెన్యూ అధికారులు, డీటీసీపీఓ ప్రసాద్, సుడా ఏ పి ఓ ఖాదర్,JPO సుడ ఇటికాల భాస్కర్ పాల్గొన్నారు.

# మాజీమంత్రులు తన్నీరు, గంగుల కమలాకర్ ఎంపీ వద్దిరాజు తో కలిసి టీఆర్ఆర్ ఆస్పత్రి సందర్శణ





ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

మాజీ మంత్రులు తన్నీరు హరీష్ రావు, గంగుల కమలాకర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర (ఎంపీ )తదితర ప్రముఖులతో కలిసి ఖమ్మం నగరంలోని వైరా రోడ్డులో ఇటీవల ప్రారంభమైన టీఆర్ఆర్ ఆర్థో, యాక్సిడెంట్ కేర్ యూనిట్ ను శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆస్పత్రిని నెలకొల్పిన డాక్టర్ తోట లక్ష్మణ్ కుమార్, తోట రమేష్, తల్లిదండ్రులు రామారావు,గోవిందమ్మలకు హరీష్ రావు, కమలాకర్, రవిచంద్రలు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. డాక్టర్ లక్ష్మణ్ కుమార్ అతిథులు హరీష్ రావు, కమలాకర్, రవిచంద్రలకు పుష్పగుచ్ఛాలిచ్చి శాలువాలతో సత్కరించి వారి ఆశీస్సులు అందుకున్నారు. ఈ హాస్పిటల్ దినదినం అభివృద్ధి చెంది ఉచిత పేద ప్రజలకు సేవలు చేసి ఖమ్మంలో మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకోవాలని ఈ సందర్భంగా వారు మనసారా డాక్టర్ ని ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో తోట రమేష్ కుమార్ వంగాల వెంకట్ మాజీ కౌన్సిలర్ చేతి కృష్ణ కృష్ణా నాయక్ బాబా అమాలి మేస్త్రిరి కె . రమేష్ హాస్పటల్ సిబ్బంది రవీందర్ గుత్తి నవీన్ నల్ల మోతు కోటయ్య తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రకృతిని ఆరాధించడమే వనభోజనాల ఉద్దేశం

**– యాదవ బంధుమిత్రుల వనభోజనాల కరపత్రాల పంపిణీ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ నాయకులు**



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

ఈనెల 24వ తారీఖు ఆదివారం, యాదవ కురుమ బంధుమిత్రుల వన సమారాధన కార్యక్రమం చెరుకూరి మామిడి తోట ఖమ్మంలో జరుగుతుందని, ఈ కార్యక్రమంలో ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, ప్రభుత్వ విప్పు బీర్ల ఐలయ్య కురుమ, జాతీయ రాష్ట్ర జిల్లా స్థాయి అఖిలభారత యాదవ్ మహాసభ నాయకులు పాల్గొంటారని, కావున ఈ కార్యక్రమం లో ప్రతి కురుమ యాదవ కుటుంబం పాల్గొని జయప్రదం చేయవలసిందిగా అఖిలభారత జిల్లా యాదవ మహాసభ గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ పిలుపునిచ్చారు. శుక్రవారం నాడు ముదిగొండ మండలంలో, తిరుమలాయపాలెం మండలంలో ప్రచార జాత నిర్వహించి కరపత్రాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ పట్టణాలలో గ్రామాలలో నివసించే ప్రతి వ్యక్తి ఆధునిక నాగరికతకు అలవాటు పడి ప్రకృతిని ఆస్వాదించడం కరువైంది. అలాంటి ప్రకృతిని ఆరాధించడమే ఈ వనభోజనాల ప్రధాన ఉద్దేశమని, తారతమ్యాలు లేకుండా ప్రతి ఒక్కరూ సహపంక్తి భోజనాలు చేసి, ఒకరి క్షేమ సమాచారాలు మరొకరు అడిగి తెలుసుకుని బంధుత్వాన్ని పెంచుకొనడం జరుగుతుందని, గతంలో వనభోజనాల సందర్భంగా జరిపే యజ్ఞ యాగాదులు హోమాల వల్ల వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలు పచ్చగా ఉండేవని, ఆ సాంప్రదాయాన్ని మన యాదవు లే ప్రారంభించడం అదృష్టమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పొదిల సతీషు వాక దాని కోటేశ్వరరావు, తెల్లబోయిన రమణ, తోడేటి లింగరాజు కాసు మల్లేష్,దుప్పటి రవి కురుమ,వాకధాని కన్నయ్య,కొట్టే శ్రీనివాసరావు పోతురాజు పురుషోత్తం, బట్టు బసవయ్య చిలకల రామకృష్ణ ధనియాకుల సాయి, మేగడ శ్రీనివాసరావు తండ్రి పేరు కోటయ్య మీగడ నాగరాజు వట్టి నాగేశ్వరరావు,రాగం కోటేశ్వరరావు, కనక బండి శ్రీనివాసరావు, పుచ్చకాయల రామకృష్ణ పుచ్చకాయల అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ వేము.గంగరాజు సేవలు అభినందనీయం

**-డిఎం రాజ్యలక్ష్మి**

**– పెద్ద కోరుకొండిలో దివ్యాంగులకు ఉచితంగా బస్సు పాస్ లు పంపిణీ చేసిన సత్తుపల్లి డిపో మేనేజర్ యు.రాజ్యలక్ష్మి**





కల్లూరు నవంబర్ 22(ప్రజా జ్యోతి):

పెద్ద కోరుకొండి గ్రామంలో దివ్యాంగులందరికీ ఉచితంగా బస్సు పాస్ లను ప్రతి సంవత్సరం అందజేస్తున్న డాక్టర్ వేము గంగరాజు సేవలు అభినందనీయమని సత్తుపల్లి డిపో మేనేజర్ యు రాజ్యలక్ష్మి పేర్కొన్నారు. శుక్రవారం పెద్ద కోరుకొండి గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద మాజీ సర్పంచ్ వేము రత్తమ్మ ఆధ్వర్యంలో డాక్టర్ వేము.గంగ రాజు ఆర్థిక సహాయంతో అర్హులైన దివ్యాంగులకు ఉచితంగా ఆర్టీసీ బస్ పాస్ లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అర్హులైన దివ్యాంగులందరూ బస్సు పాస్ లతో పల్లె వెలుగు ఎక్స్ప్రెస్ డీలక్స్ బస్సులలో 50% రాయితీతో ప్రయాణించవచ్చని అన్నారు. గత నాలుగు సంవత్సరాలుగా గ్రామంలో అర్హులైన దివ్యాంగులందరికీ తన సొంత ఖర్చులతో బస్ పాస్ లను అందజేస్తున్న డాక్టర్ వేము. గంగరాజు ని ఈ సందర్భంగా ఆమె అభినందించారు. పెద్ద కోరుకొండి గ్రామంలో అర్హులైన దివ్యాంగులు అందరూ గ్రామపంచాయతీ కార్యాలయానికి వచ్చి ఆర్టీసీ వారు అందించే 50% రాయితీతో కూడిన బస్సు పాస్ లను ఉచితంగా తీసుకుని వెళ్లారు. దివ్యాంగుల అందరికీ ఈ సందర్భంగా దాత అయిన వేము గంగరాజు కి,వారి తల్లి మాజీ సర్పంచ్ వేము రత్తమ్మ కి,వేము ఇసాక్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విలేజ్ బస్ ఆఫీసర్ కిన్నెర.ఆనందరావు,కంచి సాంసన్,దివ్యాంగుల గ్రామ అధ్యక్షులు వేమిరెడ్డి జానారెడ్డి, వడ్రానపు హరికృష్ణ,బెజవాడ నరసింహ,వేము మరియదాసు, బెజవాడ అలివేలు తదితరులు పాల్గొన్నారు.

# చాలీసా అన్నదాన కార్యక్రమం కు 15000 రూపాయల విరాళం

**– కార్పొరేటర్ ఎండి రఫీదా ముస్తఫా**

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి



57వ డివిజన్లోని శ్రీ స్వయంభు అభయ ఆంజనేయ స్వామి వారి దేవాలయంలో 26-11-2024 మంగళవారం జరుగు శ్రీ హనుమాన్ చాలీసా,అన్నదాన కార్యక్రమంకు స్థానిక కార్పొరేటర్ ఎండి రఫీథ ముస్తఫా రాజ్యసభ సభ్యులు రేణుకా చౌదరి తో 15వేల రూపాయలు విరాళంగా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు డివిజన్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి ఫుట్ బాల్ పోటీలకు ఎంపికైన లాస్య

**-హర్షం వ్యక్తం చేసిన మండల ప్రజలు, శాంతినగర్ కాలనీవాసులు**

**కల్లూరు నవంబర్ 22 (ప్రజా జ్యోతి):**



జమ్మూ కాశ్మీర్ లోని జమ్ముతావి లో నిర్వహించే అండర్ 17 బాలికల ఫుట్ బాల్ పోటీలకు మండల కేంద్రంలోని శాంతినగర్ కాలనీకి చెందిన మాతిపోగు సతీష్ కుమార్తె మాతిపోగు లాస్య ఎంపిక కావడంతో స్థానిక మండల ప్రజలు శాంతినగర్ కాలనీవాసులు,శాంతినగర్ సొసైటీ డెవలప్మెంట్ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా లాస్యకు అభినందనలు తెలిపారు. డిసెంబర్ 6 నుండి డిసెంబర్ 10వ తారీఖు వరకు జరిగే భారతదేశ స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో నిర్వహించనున్నటువంటి అండర్ 17 ఇయర్స్ బాలికల ఫుట్ బాల్ తెలంగాణ రాష్ట్ర జట్టుకు మాతిపోగు లాస్య ఎంపిక కావడం ఆనందంగా ఉందని అన్నారు. ప్రస్తుతం లాస్య హకీంపేట క్రీడా పాఠశాల నందు పదవ తరగతి చదువుతుందని కుటుంబ సభ్యులు తెలిపారు. అంచెలంచలుగా ఎదుగుతూ జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావటం పట్ల శాంతినగర్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు అభినందించి ఆశీర్వదించారు. ఈ పోటీల్లో పాల్గొనటానికి ఫుట్ బాల్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ ఖమ్మం జిల్లా ఆదర్శ్ కుమార్ సహకారంతో ఎంపికల్లో పాల్గొని జాతీయస్థాయి జట్టుకి ఎంపిక కావడం జరిగిందన్నారు. స్పోర్ట్స్ స్కూల్ స్పోర్ట్స్ ఆఫీసర్ రతన్ బోస్. ఫుట్ బాల్ కోచ్ స్పోర్ట్స్ స్కూల్ జాతీయస్థాయి పోటీలలో పాల్గొనటానికి అవసరమయ్యే రవాణ ఖర్చును శాంతినగర్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు ఆర్టీసీ ఆనంద్ రూ. 3500 చార్జీల నిమిత్తం అందించటానికి ముందుకు రావడం జరిగినది. మాతిపోగు లాస్య కు వ్యాయామ విద్య రంగంలో ఓనమాలు దిద్ద పెట్టినటువంటి పసుపులేటి వీర రాఘవయ్య,కల్లూరు మండల వ్యాయామ ఉపాధ్యాయులు వ్యాయామదర్శికులు అందరూ లాస్యను ఈ సందర్భంగా అభినందించారు.

# అర్చక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా వనసమారాధన

**కారేపల్లి, నవంబరు 22, ప్రజా జ్యోతి:**



సింగరేణి మండల పరిధిలోని భిక్యా తండా గ్రామంలో గల మామిడి తోటలో శుక్రవారం విజయ విగ్నేశ్వర బ్రాహ్మణ అర్చక పురోహిత సంఘం వనసమారాధన ఘనంగా నిర్వహించారు. ఆలయంలో ప్రత్యేక గోపూజలు నిర్వహించి అనంతరం సామూహిక భోజనాలు చేశారు. సందర్భంగా సంఘం అధ్యక్షులు కొత్తలంక కైలాస శర్మ మాట్లాడుతూ ప్రభుత్వం బ్రాహ్మణులకు సముచిత స్థానం కల్పించాలన్నారు. ప్రత్యేక ప్రోత్సాహకాలు ఏర్పాటు చేసి బ్రాహ్మణుల అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అర్చకులు వెలవలపల్లి సురేష్ శర్మ, గణపతిభట్ల వెంకటేశ్వర శర్మ, గణపతిభట్ల మధుసూదన శర్మ, గణపతిభట్ల లక్ష్మీనారాయణ, గోదావరి ఈశ్వర శాస్త్రి, తూమూలూరి వెంకట శాస్త్రి, కొండపల్లి శ్రీనివాస శర్మ తదితరులు పాల్గొన్నారు.

## డిసెంబర్ 1న హైదరాబాదు లో జరిగే మాల సింహగర్జన సభను జయప్రదం చేయండి

**- మాలల సింహ గర్జన కరపత్రాలు పోస్టర్ ఆవిష్కరణ**

**తిరుమలాయపాలెం, నవంబర్ 22, ప్రజా జ్యోతి :**




డిసెంబరు 1 వ తేదీన హైదరాబాదులో సికింద్రాబాద్ పెరేడ్ గ్రౌండ్ లో జరిగే మాల, మాల ఉపకులాల బహిరంగ సభను జయప్రదం చేయాలని శుక్రవారం తిరుమలాయపాలెం మండల కేంద్రంలో మాల మహానాడు మండల అధ్యక్షులు పప్పుల ప్రసాద్ అధ్యక్షతన కరపత్రాలు విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాల మహానాడు జిల్లా కార్యదర్శి పాలేరు నియోజకవర్గ ఇన్చార్జి గుమ్మడి కనకరాజు మాట్లాడుతూ దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఇచ్చిన ఎస్సీ వర్గీకరణ తీర్పు ను వ్యతిరేకించాలని కోరారు. డిసెంబర్1న జరిగే మాలల సింహ గర్జన భారీ బహిరంగ సభకు ప్రతి గ్రామం నుండి ప్రతి ఒక్క మాల వేలాదిగా తరలిరావాలని అన్నాను. వర్కింగ్ ప్రెసిడెంట్ దాసరి శ్రీనివాస్ మాట్లాడుతూ రేపు జరగబోవు సభ ప్రాంగణం లో మాలలు సింహలై గర్జించాలని అన్నాడు. మెట్టు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రేపు డిశంబర్ నెలలో జరిగే మాలల సింహగర్జన మీటింగ్ లో ప్రతి ఒక్క మాల కుటుంబ సభ్యులు అందరు కలిసి మాట్లాడుకొని రావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాల మహానాడు నాయకులు మెట్టు వెంకటేశ్వర్లు, వర్కింగ్ ప్రెసిడెంట్ దాసరి శ్రీనివాస్, తిరుమలాయపాలెం మండల అధ్యక్షులు పప్పుల ప్రసాద్, మండల ప్రధాన కార్యదర్శి కాశిమల్ల మహేందర్, నూక తొట్టి సాల్మన్, పప్పుల ఉపేందర్, దోమల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రజాపాలన పై కళాయాత్ర



**కల్లూరు నవంబర్ 22 (ప్రజా జ్యోతి):**

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం గడుస్తున్న సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం విజయోత్సవ కళాయాత్రను మండలంలోని కల్లూరు,చెన్నూరు,పుల్లయ్య బంజర వివిధ గ్రామాలలో సాంస్కృతిక సారధి కళాకారులు ప్రజా పాలన విజయోత్సవ కళాయాత్ర యాత్ర ను నిర్వహిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న 6 గ్యారంటీలలో భాగంగా మహాలక్ష్మి పథకం,రైతు రుణమాఫీ,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,గృహ జ్యోతి పథకం కింద 200 యూనిట్ల లోపు ఉచిత కరెంటు,ఎస్సీ,ఎస్టీ హాస్టల్ విద్యార్థిని,విద్యార్థులకు మెస్ చార్జీల పెంపు మొదలగు అంశాలపై కాల్వకట్ట జాన్ టి ఎస్ ఎస్ కళాబృందం కళారూపాలతో గ్రామ ప్రజలకు అవగాహన కలిగిస్తున్నారు. ఈ కార్యక్రమంలో కళాకారులు నలగాటి సుధాకర్, పరకాల అజయ్,మాచర్ల కృష్ణ, బంక భద్రయ్య,పిడియాల లక్ష్మయ్య,కొండ్రు జ్యోతి పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న ఆటో డ్రైవర్



**తిరుమలాయపాలెం, నవంబర్ 22, ప్రజా జ్యోతి :**

కొంతమంది యువకులు ఎప్పుడు ఎవరి జేబులు కోడదామా, జేబులు కొట్టి జలసాలు చేద్దామా అని ఆలోచిస్తున్న ఈ రోజుల్లో ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండల పరిధిలోని మహ్మాపురం గ్రామనీకీ చెందిన యువకులు మురళి, భూక్యా వీరన్న మానవత్వం చాటుకున్నారు. మండల పరిధిలోని హస్నాబాద్ గ్రామ చెందిన యడవల్లి నాగరాజు మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం కేంద్రానికి వెళ్లి ఆయన స్వగృహానికి వస్తున్న సమయం లో దురదృష్టవశాత్తు మార్గమధ్యలో ఆయన పర్సు (వాలెట్) పోవడం జరిగింది. ఆ పర్సులో వివిధ ఇంపార్టెంట్ కార్డులు ఆధార్ కార్డు, ఏటీఎం కార్డు, పాన్ కార్డు, 3 వేల రూపాయల నగదు ఉంది. పర్సు పోయిందని ఆందోళన చెందుతున్న నాగరాజుకి మహమ్మదాపురం గ్రామానికి చెందిన మురళి, వీరన్న మహబూబాద్ జిల్లా మరిపెడ బంగ్లా నుండి బచ్చోడు మార్గంలో ఆటో నడుపుతున్న వారి నుండి తీపి కబురు ఫోన్ కాల్ ద్వారా వచ్చింది. ఆ ఫోన్ లో మీ పరుసు రోడ్డు పైన పడి ఉంధి అది మా చెంతనే ఉంధి మీరు ఎలాంటి ఆందోళన చెందకండి అని ఆటో డ్రైవర్ భూక్యా వీరన్న చెప్పారు మండల పరిధిలోని సుబ్లేడ్ రోడ్డు వద్దా ఉన్నాం అని మీరు వచ్చి తీసుకొని వెళ్లండి అని చెప్పగానే వీరన్న చెంతకు వెళ్లి తీసుకున్నారు. ఈ సందర్బంగా గా విషయం తెలుసుకున్న స్థానికులు మురళి, వీరన్న ను అభినందించారు. ఇలాంటి యువకులు ఈ సమాజానికి ఎంతో ఆదర్శమని కొనియాడారు.

# వాతావరణమార్పునేపథ్యంలోపిల్లల ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలి

-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

-హాస్టల్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

-జలగంనగర్ లోని మైనారిటీ రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ సొసైటీని (బాలురు) తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్







ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

వాతావరణ పరిస్థితిలో వస్తున్న మార్పు నేపథ్యంలో హాస్టల్ లలో చదివే పిల్లల ఆరోగ్యం పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ జలగంనగర్ లోని మైనారిటీ రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ సొసైటీని (బాలురు) తనిఖీ చేశారు. విద్యాలయ ఆవరణ, లోపల పరిశీలించిన కలెక్టర్ విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు, విద్యాలయంలో తరగతుల నిర్వహణ, పాఠ్య పుస్తకాలు అందించారా, విద్యార్థులకు అందిస్తున్న భోజనం, త్రాగునీరు వంటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అందిస్తున్న ఆహారం రుచిగా, శుభ్రంగా ఉంటుందా, కోడి గుడ్డు, పండ్లు వంటి పౌష్టికాహారం అందిస్తున్నారా వంటి వివరాలను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం విద్యాలయంలోని టాయిలెట్స్, హాస్టల్ ప్రాంగణం, వంట చేసే ప్రాంతం, డార్మెంటరీ తనిఖీ చేశారు. స్టోర్స్ లోని సరుకులను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,రెసిడెన్షియల్ పాఠశాల, హాస్టల్ పరిసరాలు, ప్రాంగణాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అధికారులకు సూచించారు. విద్యార్థులకు తాజా సరుకులు, కూరగాయలతో భోజనం అందించాలని, నిల్వ చేసిన భోజనం పదార్థాలు విద్యార్థులకు ఇవ్వవద్దని కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.వాతావరణంలో వస్తున్న మార్పులను గమనిస్తూ పిల్లల ఆరోగ్యం పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలని, జలుబు, దగ్గు, జ్వరం లక్షణాలు కనిపిస్తే వెంటనే అవసరమైన చికిత్స అందజేయాలని, జింకల తండా వద్ద నూతనంగా నిర్మించే ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ లో శాశ్వత సౌకర్యాలు కల్పిస్తున్నామని, ప్రస్తుతం అత్యవసర వసతులు కల్పించేందుకు ప్రతిపాదనలు ఇవ్వాలని, పిల్లలకు వాటర్ హీటర్ ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా జూనియర్ లెక్చరర్లు జావేద్ పాషా, ఇందిర, మహేష్, సిబ్బంది హసన్, పర్వేజ్ పాష, తదితరులు వున్నారు.

# కరుణగిరి ప్రాంతం శ్రీ సాయి నిలయం అపార్ట్మెంట్ నిర్వాహకులకు స్టేషన్ బెల్ ఇవ్వకుండా రిమాండ్ కు తరలించాలి

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి




ఖమ్మం నగరంలో స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కరుణగిరి ప్రాంతం శ్రీ సాయి నిలయం అపార్ట్మెంట్ బాధ్యులు మాజీ ప్రెసిడెంట్ డివిఎన్ శరత్ కుమార్ , వికలాంగుల హక్కుల పోరాట సమితి ఖమ్మం జిల్లా నాయకులు తోటపల్లి నాగరాజు లు మాట్లాడుతూ ఈనెల 17వ తారీఖున కరుణగిరి ప్రాంతం శ్రీ సాయి నిలయం అపార్ట్మెంట్ కమిటీ నిర్వాహకులు బి.కృష్ణారెడ్డి , ఏ.శ్రీనివాస్ నేతృత్వంలో ఎస్సీ ఎస్టీ కుల వివక్షత , జాతి వైషమ్యాలు , మత విద్వేషాలను రెచ్చగొట్టుతూ దళితులను , గిరిజనులు అంటరాని వారిగా చూస్తూ అలాగే ముస్లిం మైనారిటీల మనోభావాలను కించపరుస్తూ అపార్ట్మెంట్ లలో కిరాయిలకు ఇళ్ళు ఇవ్వకూడదని నిబంధన చేశారు . ఈ విషయం సాంఘిక మాధ్యమం ద్వారా ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది . ఆయా కమిటీ నిర్వాహకులు అపార్ట్మెంట్ ఉంటున్నటువంటి ఎస్సీ ఎస్టీ వారిని దౌర్జన్యంగా ఇళ్ళు ఖాళీ చేయించారు . నాలుగు సంవత్సరాలుగా 101 ప్లాట్ లో కిరాయికి ఉంటున్న మాదిగ కమ్యూనిటీకి చెందిన తోటపల్లి నాగరాజు దివ్యాంగుడును దౌర్జన్యంగా అతి కిరాతికంగా ఇల్లు ఖాళీ చేపించారు . 405 ఫ్లాట్ లో ఉంటున్న గిరిజన లంబాడి కులం కు చెందిన శరత్ నాయక్ పై కమిటీ సభ్యుడు కె.నాగార్జున మా నిర్ణయాలను ప్రశ్నిస్తావా ? ఎంత ధైర్యం నీకు..... అంటూ, దౌర్జన్యంగా దాడికి చేసి గాయపరిచారు . అదేవిధంగా 102 ప్లాట్ లో నివాసం ఉంటున్న దళిత కులానికి చెందిన బి.నరసింహ అనే ఒక ఏ ఆర్ కానిస్టేబుల్ ను బెదిరించి అతని పార్కింగ్ ప్లేసును దరిపల్లి కోటయ్య అనే మరొక సభ్యుడు తో కబ్జా చేశారు . ఎవరైనా ఎస్సీ , ఎస్టీ , ముస్లిం మైనార్టీ వాళ్లు అపార్ట్మెంట్లో ఇళ్ళు కిరాయి అడిగితే ఇంటి ఓనర్లు ఇవ్వడానికి సిద్ధపడ్డా కమిటీ నిర్వాహకులు అడ్డు తగులుతున్నారు అని అన్నారు . ఇట్టి విషయమై స్థానిక ఖమ్మం రూరల్ పోలీస్ స్టేషన్ లో శ్రీ సాయి నిలయం అపార్ట్మెంట్ కమిటీ నిర్వాహకుల పైన కుల సంఘాలు ఫిర్యాదు ఇవ్వడం జరిగింది . రూరల్ పోలీస్ వారు తేది 18/11/24న బి. కృష్ణారెడ్డి పై ఎస్సీ%ఉ% ఎస్టీ కేసు నమోదు చేయడం జరిగింది . అతనికి స్టేషన్ బెయిల్ కాకుండా రిమాండ్ చేయాలని డిమాండ్ చేశారు . ఇటువంటి వారి పై కేసు నమోదు అయిన తర్వాత కూడా బయట ధైర్యంగా తిరుగుతా ఉంటే సమాజం పై చెడు ప్రభావము పడుతుందని అన్నారు . ఇటువంటి వ్యక్తుల ఆలోచనలు సభ్యసమాజానికి ప్రమాదం . కుల వివక్షత జాతి వైషమ్యాలు మత విద్వేషాలను ప్రత్యక్షంగా పరోక్షంగా సహకరిస్తున్న వారిపై ఇన్వెస్టిగేషన్ జరిపించాలని కోరారు . అపార్ట్మెంట్లో ఉంటున్న మరికొందరు ఏ. శ్రీనివాస్ , దరిపల్లి కోటయ్య , లక్కినేని అనురాధ , ఏడు కొండలు , కే. నాగార్జున లపై కేసు నమోదు చేయాలని పత్రిక ముఖంగా వేడుకున్నారు . ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పి ఎస్ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ బానోత్ రమేష్ నాయక్ , ప్రధాన కార్యదర్శి రవిచంద్ర చోహాన్ , తెలంగాణ బంజారా ఎంప్లాయిస్ ఫెడరేషన్ నాయకులు భూక్య లచ్చ నాయక్ , తెలంగాణ స్టేట్ అంబేద్కర్ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు జై భీమ్ నారమళ్ళ , గిరిజన హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు , ఎరుకల సంఘం నాయకులు పాలకుర్తి కృష్ణ తదితరులు పాల్గొన్నారు

# యువ శాస్త్రవేత్తను కోల్పోవడం దురదృష్టం

– రేణుక చౌదరి.

కారేపల్లి, నవంబర్ 22,ప్రజా జ్యోతి:





వరదల్లో మృతి చెందిన యువ శాస్త్రవేత్త అశ్వినికి కాంగ్రెస్ ప్రభుత్వం తగిన గుర్తింపు ఇస్తుంది, కుటుంబాన్ని ఆ దుకుంటుందని రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరి అన్నారు. గత మూడు నెలల క్రితం వరదల్లో గల్లంతై మృతి చెందిన వ్యవసాయ యువ శాస్త్రవేత్త నూనావత్ అశ్విని, ఆమె తండ్రి నూనావత్ మోతిలాల్ కుటుంబ సభ్యులను శుక్రవారం సింగరేణి మండల పరిధిలోని గంగారం తండా గ్రామంలో పరామర్శించారు. మోతిలాల్, అశ్విని చిత్రపటానికి పూలమాలలు వేసి, కుటుంబ సభ్యులు నేజి, అశోక్ లకు సానుభూతి తెలిపారు. సంఘటన జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రేణుక చౌదరి మాట్లాడుతూ అశ్విని చదువు ప్రతి విభాగంలో బంగారు పతకం సాధించిందని, అటువంటి ప్రజ్ఞాశాలి ప్రమాదవశాత్తు కోల్పోవడం కుటుంబంతోపాటు భవిష్యత్తు తరానికి తీరని లోటు అన్నారు. అశ్విని ప్రతిభకు గుర్తింపు ఇచ్చే విధంగా ఒక వ్యవసాయ పథకానికి తన పేరు పెట్టే విధంగా ప్రభుత్వానికి సిఫారసు చేస్తానన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏదైతే అశ్విని కుటుంబానికి హామీ ఇచ్చారో వాటన్నింటినీ తప్పకుండా నెరవేరుస్తామని, వ్యక్తిగతంగా తాను సైతం వాటిని అమలు చేసేందుకు కృషి చేస్తానన్నారు. ఆమె పేరు శాశ్వతంగా తెలిపేందుకు తరాలకు ఉపయోగపడే ఏదైనా కార్యక్రమం ప్రభుత్వపరంగా చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తలారి చంద్రప్రకాష్, జిల్లా వాణిజ్య విభాగం ఉపాధ్యక్షుడు సురేందర్ మనియర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మానుకొండ రాధా కిషోర్, టిపిసిసి మహిళ కార్యదర్శి గోచికొండ శ్రీదేవి, నాయకులు దారావత్ బద్రునాయక్, గద్దం వెంకటేశ్వర్లు, ఓం ప్రకాష్ బూబ్, కురసం సత్యనారాయణ, కడియాల సుధాకర్, రాజూరి మంజుల, భూక్య స్రవంతి, చట్టి సునీత, నూనావత్ వస్రాం, భూక్యా బస్సీలాల్, భూక్య శ్రీకాంత్, గణేష్, చిట్టిబాబు, హరిచంద్, భూక్యా శంకర్, కట్ల రంగారావు, వెంకట్రామయ్య తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ విధులు పక్కాగా జరిగేలా చూడాలి

**-స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ**
**-నిబంధనల ప్రకారం నూతన భవన నిర్మాణాల అనుమతులు జారీ**
**-పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలి**
**-100 శాతం లక్ష్యాల మేరకు పన్ను వసూలు పూర్తి చేయాలి**
**-గ్రామ పంచాయతీల పని తీరుపై సమీక్షించిన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్**

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి



ఖమ్మం జిల్లాలో గ్రామ పంచాయతీల విధులు పక్కాగా జరిగేలా చూడాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో గ్రామ పంచాయతీల పనితీరుపై అదనపు కలెక్టర్, సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని గ్రామ పంచాయతిల పరిధిలో నూతన భవన నిర్మాణాలకు సంబంధించిన అనుమతులు నిబంధనల ప్రకారం జారీ చేయాలని, లే ఔట్ అనుమతుల జారీ వివరాలు పక్కగా నమోదు చేయాలని సూచించారు. గ్రామ పంచాయతీలలో నిర్దేశిత లక్ష్యం మేరకు 100 శాతం పన్ను వసూలు పూర్తి చేయాలని అన్నారు. గ్రామాలలో వ్యాపారస్థుల ట్రేడ్ లైసెన్స్ రెన్యూవల్ జరిగేలా చూడాలని, గ్రామ పంచాయతీలలో ఉండే సెల్ టవర్ల నుంచి ఫీజు సకాలంలో వసూలు చేయాలని, నూతన సెల్ టవర్ ఏర్పాటు ప్రతిపాదనలు సకాలంలో డిస్పోస్ చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. గ్రామ పంచాయతీలలో పారిశుధ్య నిర్వహణ పట్ల ప్రత్యేక చర్య తీసుకోవాలని, మల్టీ పర్పస్ వర్కర్లకు వేతనాలు, సీసీ చార్జీలు, ట్రాక్టర్ లోన్ రీ పేమెంట్ అమౌంటు సకాలంలో చెల్లించాలని అన్నారు. ఉపాధి హామీ క్రింద మంజూరు చేసిన అభివృద్ధి పనులను గ్రామసభల ద్వారా ఆమోదింపజేసుకొని వెంటనే గ్రౌండ్ చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి ఆశలత, డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, ఎంపిడిఓలు, ఎం.పి.ఓలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ట్రాన్స్ జెండర్ లు ఆత్మ గౌరవంతో జీవించేందుకు సంపూర్ణ సహకారం

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**-ట్రాన్స్ జెండర్ లు స్వయం సహాయక సంఘాలను ఏర్పాటు చేసుకోవాలి**
**-ఖమ్మం కార్పోరేషన్ పరిధిలో 2 చోట్ల ట్రాన్స్ జెండర్ లచే స్త్రీ టీ స్టాల్ ఏర్పాటు**
**-ట్రాన్స్ జెండర్ లతో సమావేశమైన జిల్లా కలెక్టర్**

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి





ట్రాన్స్ జెండర్ లు ఆత్మగౌరవంతో జీవించేందుకు సంపూర్ణ సహకారం అందిస్తామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి ట్రాన్స్ జెండర్ లతో సమావేశమయ్యారు. ట్రాన్స్ జెండర్ లకు ఆధార్ కార్డు జారీ, పేరు మార్పు విధానం, అర్హులైన వారికి రేషన్ కార్డులు, పెన్షన్, నూతన ఎస్.హెచ్.జి. ల ఏర్పాటు తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ట్రాన్స్ జెండర్ ల సంక్షేమానికి చర్యలు చేపడతామని అన్నారు. ఆధార్ కార్డులు లేనివారికి ఆధార్ కార్డుల జారీకి చర్యలు తీసుకోవాలని అన్నారు. పేరు మార్చుకోవాలనుకుంటే చేయాల్సిన చర్యలపై అవగాహన కల్పించాలన్నారు. రేషన్ కార్డు కోసం ట్రాన్స్ జెండర్ లు దరఖాస్తు చేసుకోవాలని, ప్రభుత్వ మార్గదర్శకాలు ప్రకారం నూతన రేషన్ కార్డులు మంజూరు సమయంలో అర్హులైన వారికి రేషన్ కార్డులు అందిస్తామని కలెక్టర్ తెలిపారు. ట్రాన్స్ జెండర్లకు ప్రత్యేకంగా ప్రభుత్వం నుండి ఎటువంటి పెన్షన్ పథకం లేదని, ఒంటరి మహిళల కోట క్రింద పెన్షన్ మంజూరుకు దరఖాస్తులు సమర్పిస్తే, మంజూరుకు చర్యలు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. స్వశక్తి మహిళా సంఘాల తరహాలో ట్రాన్స్ జెండర్లు సంఘాలుగా ఏర్పాటయితే వ్యాపార యూనిట్ల ఏర్పాటుకు రుణాలు అందిస్తామని అన్నారు. ఖమ్మం నగర పరిధిలో 13 చోట్ల స్త్రీ టీ లను ఏర్పాటు చేయనున్నట్లు, వీటిలో 2 చోట్ల ట్రాన్స్ జెండర్ లకు అవకాశం కల్పిస్తామని, మరో నాలుగు ఇతర వ్యాపార యూనిట్ల ఏర్పాటుకు సహకారం అందిస్తామని, ట్రాన్స్ జెండర్ లు చర్చించుకుని, ఎటువంటి వ్యాపారం ప్రారంభించాలో ఆలోచించుకోవాలని కలెక్టర్ సూచించారు. ట్రాన్స్ జెండర్లకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరుకు కృషి చేయనున్నట్లు కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, డిఆర్డీవో ఎస్. సన్యాసయ్య, డిఆర్వో ఎం. రాజేశ్వరి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నవంబర్ 24న మధిరలో ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల కార్యక్రమం నిర్వహణ

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**-జయ జయహే ప్రజా పాలన పేరుతో అలేఖ్య కళా బృందంచే ప్రత్యేక కార్యక్రమం**
**-మధిర మండలం దెందుకూరు గ్రామంలోని శ్రీరస్తు ఫంక్షన్ హాల్లో ఏర్పాట్లు**
**-ప్రజాప్రతినిధులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలి**



మధిర ఆర్ సి ప్రజా జ్యోతి

మధిర ప్రాంతంలో నవంబర్ 24న ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం పూర్తవుతున్న నేపథ్యంలో ప్రజా పాలన ప్రజా విజయోత్సవ కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తుందని, ఇందులో భాగంగా నవంబర్ 24న రాష్ట్రం నుంచి జయ జయహే ప్రజా పాలన అనే కళా బృందం అలేఖ్య సారథ్యంలో మధిర ప్రాంతానికి విచ్చేసి వివిధ కళా రూపాలలో ప్రభుత్వ కార్యక్రమాలు, గత సంవత్సర కాలంలో సాధించిన విజయాలను తెలుపుతూ కళా ప్రదర్శనలు చేయడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు నవంబర్ 24న మధిర మండలం దెందుకూరు గ్రామంలోని శ్రీరస్తు ఫంక్షన్ హాల్ లో సాయంత్రం 6.00 గంటల నుండి ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల కార్యక్రమం నిర్వహించనున్నట్లు, ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, మంత్రులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు హాజరవుతారని, ప్రజలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఎన్ని సార్లు అడిగినా తమకు పెళ్లి చేయలేదని..

**- తండ్రిని బంధించి కాళ్ళు విరగొట్టిన కొడుకులు**
- ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న తండ్రి మంత రాజు
-కర్నూల్ జిల్లా గోనెగండ్లలో ఘటన

- 40 ఏళ్లు దాటినా తమకు పెళ్లి చేయటం లేదని ఇరువురు కుమారులు తండ్రిని రూమ్ లో బంధించి చితకబాదిన ఘటన కర్నూలు జిల్లా గోనెగండ్ల మండల కేంద్రంలో చోటుచేసుకుంది

- మంత రాజు అనే వ్యక్తి కిరణా షాపు పెట్టుకొని జీవనం సాగిస్తున్నాడు- ఆయనకు ఇద్దరు కుమారులు, ఇద్దరు కూతుళ్లు వున్నారు

- ఇందులో పెద్ద కూతురుకు వివాహం కాగా మరో ముగ్గురుకి నలభై ఏళ్ళు దాటినా వివాహం చేయడం లేదని వారు తండ్రి తో నిత్యం గొడవ పడుతున్నారు.

-పెళ్లిళ్ల విషయం లో తండ్రి, కొడుకుల మధ్య మాట మాట పెరగడంతో ఇంట్లో ఓ రూమ్ లోకి తండ్రిని లాక్కొని వెళ్లిన కుమారులు నిలకంఠ, జగదీష్ లు విచక్షణారహితంగా కట్టెలతో తండ్రిపై దాడి చేసి రెండు కాళ్లు విరగ్గొట్టారు.

-వెంటనే ఆ అరుపులు విన్న చుట్టుపక్కల వాళ్లు గమనించి గాయపడిన రాజును వెంటనే ఆసుపత్రికి తరలించారు